విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 01, ఆగస్టు 2025

తాగునీరు వృధా..!

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: పట్టణంలోని గాంధీ నగర్ లోనీ వడ్డే రమణ ఇంటిదగ్గర త్రాగు నీరుగా పోతోంది. అక్కడ ఏర్పాటు చేసిన పబ్లిక్ కులాయి విరిగిపోవడంతో గత ఐదు నెలలుగా దాని నుండి నీరు వృధాగా పోతుంది అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని అక్కడి కాలనీవాసులు అంటున్నారు.

విద్యార్థుల చేత వరి నాట్లు

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : మండల కేంద్రమైన ఉయ్యాలవాడలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు బుధవారం నాడు ఓ ప్రత్యేక అనుభవాన్ని పొందారు. ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన పొలంలో విద్యార్థులు స్వయంగా వరి నాటు వేశారు. విద్యార్థులకు పంటల సాగుపై స్వయంగా అవగాహన కల్పించడం జరిగిందిని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ నరేంద్ర కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తకాలకే పరిమితం కాకుండా విద్యార్థులు వ్యవసాయం ఎలా సాగు చేయాలి వాటికి ఎలా ఎరువులు వాడాలి ఎంత మోతాదులో వేయాలి నీటి వినియోగం నాణ్యమైన విత్తనాలు ఎంపిక వంటి అధిక దిగుబడులు వంటి అంశాలపై కూడా తెలియజేశారు. నేల సారవంతం ప్రత్యక్షంగా చూడాలని వాటిలో సహజమైన నేలపట్ల ప్రేమ పెరగాలి అని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ట్రైనింగ్ అగ్రికల్చర్ ఉసేన్ వలి తదితరులు ఉన్నారు.

నాణ్యమైన భోజనం వడ్డించాలి

విశాలాంధ్ర - మిడుతూరు : విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని ఎంఈఓ2 మల్లికార్జున నాయక్ సూచించారు. గురువారం మండల పరిధిలోని చింతల పల్లి మోడల్ ప్రైమరీ పాఠశాలను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చతుర్విధ ప్రక్రియ లతో పాటు చదవడం రాయడం నేర్పించాలని చెప్పారు. అనంతరం మధ్యాహ్నం భోజనం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి పలు సూచన చేశారు.

గాయపడ్డ యువకుడిని హాస్పిటల్‌కి తరలించి
మానవత్వం చాటుకున్న మంత్రి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుని ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్న రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి. గురువారం నాడు మంత్రి కాన్వాయ్ ఆళ్లగడ్డ నియోజకవర్గం దొర్నిపాడు వద్ద రహదారిపై వెళుతుండగా బైక్ యాక్సిడెంట్ అయి రోడ్డు మీద పడి ఉన్న వ్యక్తిని గుర్తించి కాన్వాయ్ ఆపి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి బాధితుడికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని డాక్టర్లను ఆదేశించారు. ప్రమాద సమయంలో అక్కడదెవున్న స్థానికులు బీసీ జనార్దన్ రెడ్డి ఔదార్యం హర్షం వ్యక్తం చేశారు.

వక్ఫ్ బోర్డు భూముల్లో ఆక్రమణలు తొలగింపు

విశాలాంధ్ర - బనగానపల్లె: పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల వక్ఫ్ బోర్డు భూమి 164-1, 164-2 సర్వేనెంబర్ గల అక్రమ కట్టడాలను గురువారం వక్ఫ్ బోర్డు అధికారులు సిబ్బంది జెసిబి సహాయంతో కూల్చి వ్యర్థాలను బయటికి తరలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై దుగ్గిరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

అంతర్జాతీయ బాక్సింగ్ విజేతలకు అభినందన

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : జూలై 24 నుండి 28వ తేదీ వరకు నేపాల్‌లోని పోఖారాలో జరిగిన ఐదవ ఇండో -నేపాల్ అంతర్జాతీయ ఆహ్వాన బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 11 మంది బాక్సర్లు వివిధ వెయిట్ కేటగిరీలలో బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా నంద్యాల క్రీడా సమాఖ్య కార్యాలయంలో జరిగిన అభినందన కార్యక్రమంలో నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ జి.రవికృష్ణ, ప్రధాన కార్యదర్శి ఫయాజ్‌లు క్రీడాకారులను, కోచ్ ఆనంద్ ఆచారిని అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ బాక్సింగ్‌లో అంతర్జాతీయ పోటీలలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన క్రీడాకారులు విజేతలుగా నిలిచి పతకాలు సాధించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి రాష్ట్రానికి పేరు తీసుకురావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు విజేతలుగా నిలవడంలో విశేష కృషిచేసిన బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఫయాజ్, కోచ్ ఆనందాచారిలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జోన్ బాక్సింగ్ ఇంచార్జ్ సర్దార్ ఖాన్, షానవాజ్, పతకాలు సాధించిన క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దండోరా జెండా అణగారిన వర్గాలకు అండ

విశాలాంధ్ర - చాగలమర్రి : 30 ఏండ్లుగా సజీవంగా నిలబడి వర్గీకరణ లక్ష్యాన్ని ముద్దాడిన ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమే అని, ఈ 30 ఏండ్ల కాలంలో దండోరా జెండా సమస్త పీడిత అణగారిన వర్గాలకు అండగా నిలిచిందని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు రాబిన్‌సన్ మాదిగ,ఎంఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు కోల కళ్యాణ్‌మాదిగ లు అన్నారు.చాగలమర్రి పట్టణంలోని పాత ఎస్సీ కాలనీలో గురువారం ఎంఆర్‌పిఎస్ జెండాను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించాలని మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో 30ఏండ్లు రాజీలేని పోరాటం సాగిందని అన్నారు. ఆ పోరాట ఫలితంగానే నేడు రాష్ట్రంలో వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చిందని, దాని ద్వారా మాదిగలకు 9శాతం రిజర్వేషన్లు దక్కాయన్నారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు కత్తి ఓబులేసు,ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు శివ నారాయణ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ మాదిగ, ప్రధాన కార్యదర్శి ఘన మద్దిలేటి,ఎమ్మార్పీస్ మండల నాయకులు బుజ్జిమాదిగ ,ప్రకాష్,గడ్డకిషోర్,లక్ష్మినారాయణ,బాలన్న,బైనపల్లినరసింహుడు,రవిప్రకాష్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

యూరియా జిల్లాకు రాక
పంటల బీమా నమోదు చేసుకోవాలి
జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఆగస్టు 1న జిల్లాకు 3500 మెట్రిక్ టన్నుల యూరియా రానున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని తన చాంబర్లో వివిధ అంశాలపై ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు ఆగస్టు 1న వచ్చే యూరియాను అవసరమైన ప్రాంతాలలో రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ఇవేకాక ఇప్పటికే జిల్లాలో అదనంగా మరొక 1100 మెట్రిక్ టన్నుల యూరియా లభ్యత ఉందన్నారు. యూరియాను అవసరమైన మేరకే రైతులు వినియోగించాలని ఈ విషయాన్ని విస్తృతంగా వ్యాప్తి చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు కలెక్టర్ ఆదే సూచించారు. అదేవిధంగా జిల్లాలో చేపట్టిన ఈ పంటను నమోదు ను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ప్రతి రైతు ఈ పంట నమోదుతో పాటు పంటల బీమా కూడా చేసుకోవాలని చెప్పారు. జిల్లాలోని ఆయకట్టును అభివృద్ధి చేయడానికి రూ.91కోట్ల రూపాయలతో పనులను ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఇందులో కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం ఖర్చును భరిస్తాయన్నారు. ఇవే కాక రెండవ దశలో మరొక 19 పనులను రూ.16 కోట్లతో ప్రతిపాదించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. సదరు ప్రతిపాదనలు సాంకేతికంగా పరిపాలనపరమైన ఆమోదం పొంది నిధులు మంజూరైన పిదప ప్రణాళిక బద్ధంగా పనులను చేపట్టాలని జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ, జల వనరుల శాఖ, డ్వామా, భూగర్భ జలాలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆశ్చర్య పోయేలా అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రుద్రవరం : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కాలంలోనే సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ అటు నియోజకవర్గాన్ని ఇటు రాష్ట్రాన్ని ఆశ్చర్యపోయేలా అభివృద్ధి చేసి చూపిస్తున్నామని ఆళ్లగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. గురువారం మండలంలోని రుద్రవరం నుండి ఎర్రగుడిదిన్నె గ్రామాలకు వెళ్లే రస్తాలో నూతన వంతెన నిర్మాణానికి భూమి పూజ ఎమ్మెల్యే చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకుల గ్రామమైన సరే మరే ఇతర నాయకుల గ్రామమైన సరే ప్రజల సంక్షేమం కోసం వారి అవసరాల నిమిత్తమై అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ఎర్రగుడిదిన్నె గ్రామ సమీపంలో ఆర్ అండ్ బి కి చెందిన ఒక్కకోటి 46 లక్షల నిధులతో నూతన వంతెనను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఏడాది కాలంలో నియోజకవర్గంలో మేము చేసిన అభివృద్ధి పనులైతేనేమి, ప్రజలకు అందించే సంక్షేమ ఫలాలు అయితేనేమి మేము చేస్తున్న సేవలను చూసి అవతల పార్టీ కి చెందిన నాయకులు బురద జల్లడం తప్ప గతంలో అధికారంలో ఉంటూ ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీధర్ రెడ్డి, జేఈ వెంకటేశ్వర రెడ్డి, ఎంపీడీవో భాగ్యలక్ష్మి, డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖరయ్య, వ్యవసాయ అధికారి సుమతి, పి ఆర్ ఏ ఈ కమాల్ సాహెబ్, టిడిపి మండల కన్వీనర్ ఎల్వి రంగనాయకులు , తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన ఆదర్శ విద్యార్థులు

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో చదువుకున్న ఇద్దరు విద్యార్థులు ఒంగోలు ఐఐఐటీలో ప్రవేశం లభించింది. 2024 , 2025 విద్యా సంవత్సరానికి గాను పాఠశాలల చదువుకున్న సాయి తేజ యాదవ్ , మరో ఇద్దరు విద్యార్థినీలకు సీట్లు రావడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాల మేరకు ట్రిపుల్ ఐటీలో ప్రవేశాలకు చాలా పోటీ ఉన్నప్పటికీ మా ఆదర్శ విద్యార్థులు ప్రతిభతో నిలబడ్డారని చెప్పారు.రుద్రవరం ఆదర్శ పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు అయిన లలితా ప్రియా, హరిత,సాయి తేజ యాదవ్ ట్రిపుల్ ఐటీ లలో సీట్లు సాధించారు అని అన్నారు. ముఖ్యంగా, ప్రభుత్వ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు ట్రిపుల్ ఐటీలలో రాజీవ్ గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయం వారు తెలిపినట్లు తెలుస్తోంది. రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఇతర రంగాలలో కూడా విజయాలు సాధించి అటు కన్నా వారికి, ఇటు ఆదర్శ పాఠశాలకు పేరు తెచ్చి పెట్టడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు.

ఏ ఆర్ కానిస్టేబుల్‌పై మంత్రి బీసీ బంధువు దాడి

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమంలో బుధవారం విధుల్లో ఉన్న ఏఆర్ కానిస్టేబుల్ జస్వంత్ కుమార్ పై రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమీప బంధువు మదన్ భూపాల్ రెడ్డి దాడికి పాల్పడ్డాడు. కానిస్టేబుల్ పై దాడికి పాల్పడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. శాంతి భద్రతలను కాపాడే పోలీసులకే రక్షణ లేకపోతే మరెవరికి ఉంటుందని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జీర్ణోద్ధరణ గావించబడిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం కుంబాభిషేక మహోత్సవంలో పాల్గొనడానికి రాష్ట్ర రహదారులు భవనాల శాఖామంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వచ్చిన సందర్భంగా ఘటన చోటు చేసుకుంది. ఇరువురు మంత్రులు ఆలయంలోపల ఉండడంతో పాటు, భక్తులు రద్దీ ఎక్కువగా ఉండటంతో గాలి గోపురం వద్ద విధులు నిర్వహిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్లు లోనికి వెళ్లడానికి ఎవరిని అనుమతించలేదు. అదే సమయంలో బనగానపల్లె మండలం ఎనకండ్ల గ్రామానికి చెందిన మదన భూపాల్ రెడ్డి తన అనుచరులతో ఆలయం లోనికి వెళ్లడానికి ప్రయత్నం చేయడంతో ఏ ఆర్ కానిస్టేబుల్లు అడ్డుకున్నారు. పోలీసులతో వాగ్వివాదానికి దిగి ఏఆర్ కానిస్టేబుల్ జస్వంత్ కుమార్ పై భూపాల్ రెడ్డి దాడి చేసి కొట్టాడు.దీంతో అక్కడే ఆగి ఉన్న వందలాది మంది భక్తులు ఆందోళన చెందారు. భూపాల్ రెడ్డిని పక్కనే ఉన్న కొంతమంది టిడిపి నాయకులు రెచ్చగొట్టేలా చేశారన్న ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. ఏదేమైనా ఏఆర్ కానిస్టేబుల్ పై దాడికి పాల్పడిన ఘటన సంచలనం రేపుతున్నది. కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడిన భూపాల్ రెడ్డిపై కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

మంత్రి బీసీ ఖండన : విధి నిర్వహణలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించినట్లు ప్రకటన విడుదల చేశారు. ఆలయ వీధిలో ఉన్న కానిస్టేబుల్‌పై చేయి చేసుకోవడంపై చింతిస్తున్నట్లు తెలిపారు. దాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. దాడి చేసిన వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపకారం చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ఇలాంటి దాడి ఘటనలకు తావు లేదని ఈ సంఘటన జరగడం దురదృష్టకరమని తెలిపారు.

సైనికుల్లా పనిచేయండి
సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు

విశాలాంధ్ర-డోన్ : సీపీఐ నేతలు,నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. గురువారం జిల్లా ప్రతినిధుల సభ డోన్ మార్కెట్ యార్డ్ ఎదుట క్రిస్టియన్ హాలులో సీపీఐ సినియర్ నాయకులు కామ్రేడ్ ఎస్.పెద్దయ్య సభ ప్రాంగణంలో కామ్రేడ్ ఆర్.సుగుణమ్మ వేదిక ప్రారంభం అయ్యింది. ముందుగా సీపీఐ పథకాన్ని సినియర్ నాయకులు నక్కి బాలమ్మ ఆవిష్కరించగా, అమరవీరుల స్థూపాన్ని సినియర్ నాయకులు కలచట్ల రంగన్న ఆవిష్కరించారు. అధ్యక్షులుగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫ క్రుద్దీన్, రజిత, బి.నారాయణ వ్యవరించారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నయని వాటిని దృష్టిలో ఉంచుకుని సీపీఐ పార్టీని గ్రామ గ్రామాన, వాడ వాడాల తీసుకెళ్లాలన్నారు. నంద్యాల జిల్లా మహాసభలు విజయవంతానికి సీపీఐ శ్రేణుల కృషి ఎనలేదన్నారు.రాత్రింబవాళ్ళు కష్ట పడి వజయవంతం చేయడం పట్ల రాష్ట్ర పార్టీ పట్ల అభినందనలు తెలిపారు.

పి.రామచంద్రయ్య మాట్లాడుతూ కేంద్రంలో పరిపాలిస్తున్న బీజేపీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలను వ్యతిరేకించాలన్నారు. మోసపూరిత వాగ్దానలపై అధికారంలోకి వచ్చిన నాయకులు హామీలు మరిచి. కార్పొరేట్ శక్తులకు ఆస్తులు కట్టబేడుతున్నాదని విమర్శించారు. చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యాదన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ అమలు చేయాలన్నారు. నంద్యాల జిల్లాలో సీపీఐ పార్టీ బలమైన శక్తిగా ఎదగాలన్నారు. స్థానిక సమస్యలపై స్పందిస్తూ... ఎప్పటికప్పుడు ఉద్యమాలు చేయాలన్నారు.నూతన నాయకత్వం సీపీఐ పార్టీని, ప్రజా సంఘాను భలోపేతం చేయాలని సూచించారు.

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ పోరాటాల గడ్డ డోన్‌లో జిల్లా మహాసభలు విజయవంతం చేయడం శుభపరిణామమన్నారు. సీఎం చంద్రబాబు ఎన్నికల ముందు హామీని అమలు చేయడంలో విఫలమయ్యాదని, పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం లేదన్నారు. అధికార పార్టీ నాయకులు విలువైన భూములను కబ్జా చేస్తూ.... పేద ప్రజలకు వంకలు, వాగులల్లో స్థలాలు ఇవ్వడమేమిటని ప్రశ్నించారు. డోన్‌లో కొన్ని సంవత్సరాలనుండి రుద్రాక్ష గుట్ట, పేరాంటలమ్మ గుడిలో ఉన్న వాళ్లకు ఇళ్ళ పట్టాలు ఇవ్వాలన్నారు. జిల్లాలో సాగునీటి, త్రాగునీటి ప్రాజెక్టుల కొరకు ఉద్యమించాలన్నారు. కరోనా సమయంలో రద్దు చేసిన, ప్యాసిం జర్ రైళ్లను పునరుద్దరించాలన్నారు. రాజధానికి, విశాఖపట్నంకు ఎక్స్ ప్రెస్ రైళ్లను నడపాలన్నారు. జిల్లా సమగ్రభివృద్ధికి కోసం సీపీఐ నాయకత్వం పనిచేయాలన్నారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.లెనిన్ బాబు మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర ఉన్న పార్టీ సీపీఐ పార్టీ అన్నారు. సీపీఐ నాయకులు చురుకుగా పనిచేయాలన్నారు.

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో సీపీఐ శాఖలు లేనప్పటికి అందరి సహకారంతో ఎన్నో ఉద్యమాలు చేశామన్నారు. సీపీఐ పార్టీకి పట్టు కొమ్మలుగా ఉన్న ప్రజా సంఘాలు పూర్తి స్థాయిలో లేవన్నారు. ప్రజా సంఘాలు పటిష్ఠంగా ఉంటే పార్టీ మరింత బలంగా తయారు కావొచ్చని, స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలవడానికి అవకాశం ఉంటుందన్నారు. జిల్లా చివరి కేంద్రంగా ఉన్న ఆళ్లగడ్డ వరకు ఉద్యమాలు చేశామన్నారు.సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య నూతన జిల్లాలో సీపీఐ పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. ఏఐటీయూసీ జిల్లాలో ఎన్నో ఉద్యమాలు చేశామన్నారు. అయితే అన్ని మండలాల్లో ఏఐటీయూసీ ముందుకు తీసుకెళ్తామన్నారు.

జిల్లా నూతన కమిటి : జిల్లా కార్యదర్శిగా ఎన్.రంగనాయుడు, సహాయ కార్యదర్శిగా బాబా ఫక్రుద్దీన్ తిరిగి రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా 15 మందిని,జిల్లా సమితి సభ్యులుగా 40 మంది, జిల్లా కార్యవర్గ సభ్యులుగా రాధాకృష్ణ, రఘురామ మూర్తి, ప్రసాద్, భాస్కర్, నాగ రాముడు, రమేష్, మోట రాముడు, బి.నారాయణను ఎన్నుకున్నారు.

నానో ఎరువుల వాడకం నేలకి శ్రేయస్కరం

విశాలాంధ్ర - వెలుగోడు: వెలుగోడు గ్రామంలో పొలం పిలుస్తుంది, రైతు శిక్షణ కార్యక్రమము ఏడిఏ సరళమ్మ, ఎంఏఓ స్వాతి, అగ్రికల్చర్ ఆఫీసర్ హేమ సుందర్ రెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహిం చారు. రైతులకు ఎరువులు వాడకంపై శిక్షణ ఇచ్చారు. రైతులకు నానో యూరియా,నానో డీఏపీలు సాధారణ యూరియా డిఏపీల కంటే ఎంత ఖచ్చితత్వంతో పనిచేస్తాయో వివరించారు. నానో ఎరువులు మండలంలో అందుబాటులో ఉన్నవి రైతులు గమనించి కొత్త టెక్నాలజీని ఉపయోగించుకోవాలని తెలియజేసారు.

ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని
ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రధానమంత్రి సూర్యఘర్ సౌర విద్యుత్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ ఆళ్లగడ్డ ఏడిఈ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఆళ్లగడ్డ మండలం శాంతినగరం గ్రామంలో గురువారం సాయంత్రం పీఎం సూర్యఘర్ పథకం ప్రయోజనాలను లబ్ధిదారులకు వివరించారు. గ్రామస్తులు తమ ఇంటిపై సౌర పలకలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా రూ.78,000 సబ్సిడీ లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీహరి గోపాల్, ఎంపీడీవో నూర్జహాన్, మండల తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి, ఆళ్లగడ్డ విద్యుత్తు ఏఈ కృష్ణయ్య, ఎర్రగుంట్ల ఎస్బిఐ మేనేజర్ నవీన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గృహప్రవేశ కార్యక్రమంలో గంగుల

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని బోయి లకుంట్ల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే గంగుల భీజేం ద్రరెడ్డి గురువారం నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని వైయస్ జగనన్న కాలనీలో కె.దస్తగిరి అను వైసిపి కార్యకర్త ఆహ్వానం మేరకు నూతన గృహ ప్రవేశం కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే గంగులకు వైసిపి నేత బోయల కుంట్ల గ్రామ పంచాయితీ సర్పంచ్ జింకల నాగన్న ఆధ్వర్యంలో అభిమానులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అభిమాని యొక్క నూతన గృహాన్ని రిబ్బన్ కట్ చేసి వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య దస్తగిరి కుటుంబ సభ్యులు గృహ ప్రవేశం చేశారు.

ఏసీబీ అధికారుల దాడులు
లంచం తీసుకుంటూ పట్టుబడిన రమేష్ ..

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : మండల పరిధిలోని కరివేన గ్రామం వద్ద గల ఆర్డీవో ఆఫీసులో పనిచేసే సీనియర్ అసిస్టెంట్ ఆర్ రమేష్ పొలం విషయంలో జూపాడు బంగ్లాకు చెందిన ఈశ్వరయ్య అనే రైతు నుండి గురువారం రూ.40వేలు లంచం తీసుకుంటుండగా పట్టుపడ్డ ఏసీబీ సీనియర్ అసిస్టెంట్ ఆర్ రమేష్‌ను విచారిస్తున్న ఏసీబీ అధికారులు. ఈ దాడుల్లో కర్నూలు ఏసీబీ డి.ఎస్.పి సోమన్న , సిఐ కృష్ణయ్య, ఎస్సై సుబ్బరాయుడు , తమ సిబ్బంది పాల్గొన్నారు.

మలబార్‌లో ఆగస్టు 8 వరకు ప్రత్యేక ఆఫర్లు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వినియోగదారులకు ప్రత్యేకించి ఆగస్టు 8 వరకు ప్రత్యేకమైన ఆఫర్లను అందించడం జరుగు తుందని నంద్యాల మలబార్ స్టోర్ హెడ్ మయిాజ్, స్టోర్ మేనేజర్లు సుధాకర్, గోపి, రాముడులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత విశ్వసనీయ, బాధ్యతగల ఆభరణాల బ్రాండ్లలో ప్రఖ్యాతిగాంచిన గోల్డ్ డైమండ్స్ మలబార్ వినియోగదారులకు ప్రత్యేకంగా ఈ ఆఫర్లను అందిస్తుందని, వినియోగదారులు ఎంతో భక్తి శ్రద్ధలతో, శాశ్వత సౌందర్యంతో వరలక్ష్మీవ్రతం వేడుకకు వినియోగదారులను ఆహ్వానిస్తున్నామన్నారు. పవిత్రమైన ఈ పండుగను స్మరించుకొనుటకు, వేడుకలకు మెరుపులు అద్దడానికి, ప్రతి పండుగకు ప్రాముఖ్యతను జోడించడానికి మలబార్ 100శాతం జెన్యూన్ ఆఫర్లను అందిస్తోందని, ఈ పండుగలో భాగంగా అన్ని బంగారం, అన్కట్ వజ్రాలు, రత్నాభరణాల తరుగు ఛార్జీలపై 30శాతం ఫ్లాట్ తగ్గింపును వినియోగదారులు పొందవచ్చునని, అదనంగా, వజ్రాల విలువపై 30శాతం వరకు తగ్గింపును అందిస్తూ ఆగస్టు 8 వరకు ఈ ఆఫర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అంతేకాకుండా నియమ నిబంధనలు, షరతులు వర్తిస్తాయని, వరలక్ష్మీ వ్రతంలో ఆయా విలువలను ప్రతిబింబించే ఆభరణాలను కొనుగోలు చేయడానికి ఇది సరైన సందర్భమని, ప్రతి ఆభరణం సంప్రదాయం, నమ్మకం, కాలాతీత అందాన్ని ప్రతిబింబిస్తుందని వారు పేర్కొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - చాగలమర్రి : విద్యారంగ, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై ఆగస్టు 2వ తేదీ కలెక్టరేట్ వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యంలో చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని ఎస్‌టియు ఉపాధ్యాయ సంఘం మండల శాఖ అధ్యక్షుడు మస్తాన్ పిలుపునిచ్చారు. స్థానిక ఎస్‌టియు కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ బదిలీ ఉపాధ్యాయులకు వేతనాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పిఆర్‌సి, ఐఆర్, డిఎ, సరెండర్ లీవ్స్, తదితర సమస్యలపై ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ధర్నాలో జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆర్ఎంపీ వైద్యం వికటించి గర్భిణి మృతి

విశాలాంధ్ర - నందికొట్కూరు : ఆర్ఎంపి వైద్యం వికటించి ఓ నిండు గర్భిణీ మృతి చెందిన ఘటన నందికొట్కూరులో చోటుచేసుకుంది. మృతురాలి కుటుంబీకుల వివరాల మేరకు మృతురాలి వాణి 23 సంవత్సరాలు ప్రస్తుతం ఆమెకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని అయితే మూడవ సంతానంకు కర్నూల్‌లో ఓ ప్రైవేట్ వైద్యశాలలో భర్త లోకేష్ చూపించడంతో అక్కడి వైద్యులు మూడవసారి కూడా ఆడపిల్ల ఉందని చెప్పడంతో భర్త నందికొట్కూరులోని ఆర్ఎంపీ డాక్టర్ గీతా రాణితో భార్య వాణికి గత రెండు రోజుల కిందట అబార్షన్ చేయించడం జరిగింది. వైద్యం వికటించి బుధవారం నిండు గర్భని వాణి మరణించడం జరిగింది. ఈమె పుట్టిన గడివేముల మండలం గని గ్రామం గత కొన్ని సంవత్సరాల క్రిందట పగిడాల మండలం బీరవోలు గ్రామం లోకేష్‌తో వివాహం అయింది. బిరవోలు గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి. విషయం తెలుసుకున్న మృతురా లి బంధువులు ఎలాంటి అనుమతులు లేని ఆర్ఎంపీ డాక్టర్ గీతా రాణి అబా ర్షన్ చేయడంతో చనిపోవడం జరిగిందని ఆమె ఎక్కడ ఉన్న వదిలి పెట్టేది లేదని మండిపడడం జరిగింది. పరార్‌లో ఉన్న ఆర్ఎంపీ డాక్టర్ గీత, విషయం తెలుసుకున్న పోలీసులు ఆర్ఎంపీ డాక్టర్ గీత రాణి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

అత్య-పత్య ఎంపిక పోటీలు

విశాలాంధ్ర - పాణ్యం : మండల కేంద్రంలోని విజయానికేతన్ పాఠశా లలో ఆగస్టు రెండవ తేదీన అండర్ 17 జిల్లా స్థాయి అత్య-పత్య ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్టు కర్నూలు జిల్లా అత్య-పత్య సంఘం అధ్యక్షుడు నాగరత్నమయ్య, విజయా నికేతన్ స్కూల్ డైరెక్టర్ విజయ కుమార్ రెడ్డి సంయుక్తంగా తెలియజేశారు. ఆసక్తి గల క్రీడాకారులు పోటీలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. మరిన్ని వివరాలకోసం 9393855460 సంప్రదించగలరు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 01, ఆగస్టు 2025

పేద ప్రజల పక్షాన సీపీఐ

సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి : బి.గిడ్డయ్య

విశాలాంధ్ర-పత్తికొండ: ఈనెల 9, 10, 11 తేదీలలో కర్నూలు నగరంలో జరిగే సిపిఐ 24వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు. గురువారం స్థానిక చదువుల రామయ్య భవనంలో సిపిఐ జిల్లా మహాసభల వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిత్యం పేద ప్రజల పక్షాన సిపిఐ అనేక ప్రజా ఉద్యమాలను చేపట్టడం జరిగిందన్నారు. వెట్టి చాకిరి విముక్తికై దున్నేవాడిదే భూమి అన్న నినాదంతో భూస్వాములకు వ్యతిరేకంగా భూ పోరాటాలు చేపట్టి వేలాది ఎకరాల భూములను పంచిన ఘనత,ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన చరిత్ర సిపిఐ కి ఉందన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై జిల్లా మహాసభలలో చర్చించి భవిష్యత్ పోరాటాలకు సిద్ధమవుతామని తెలిపారు. సిపిఐ శతవసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కర్నూలు నగరంలో జరిగే 24వ జిల్లా మహాసభలకు పార్టీ శ్రేణులు జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పి. భీమ లింగప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు డి. రాజా సాహెబ్, మండల కార్యదర్శి యు. కారుమంచి, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్, జిల్లా సమితి సభ్యులు సురేంద్ర కుమార్, తిమ్మయ్య, ప్రజా సంఘాల నాయకులు రంగన్న, నెట్టికంటయ్య, కాశీ, గుండు బాష, ఎంకే. సుంకన్న, రాజప్ప, పరశురాముడు, రవి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా మహాసభలకై

నగరంలో విస్తృత ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఆగస్టు 9,10,11 కర్నూల్ నగరంలో జరిగే సీపీఐ కర్నూలు జిల్లా 24 మహాసభలు జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘ జిల్లా అధ్యక్షులు కె.జగన్నాథం, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్పలు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా మహాసభలకు ప్రచారంలో భాగంగా ఆటోలకి స్టిక్కర్లు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పేద మధ్యతరగతి ప్రజల సమస్యలు ఏ మాత్రం పట్టించుకోకుండా అధికారమే పరమావధిగా పనిచేస్తున్నాయని సీపీఐ భారతదేశంలో వంద సంవత్సరాలుగా పేద ప్రజల శ్రేయస్సుకోసం వారి హక్కుల రక్షణ కోసం అనేక ఉద్యమాలు చేసి విజయాలు సాధించిందన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో అనేక ఉద్యమాలు నడిపి అశేష త్యాగాలు చేసి విశాఖ ఉక్కు పరిశ్రమ ఏర్పాటులో ముఖ్య పాత్ర పోషించిందని నేడు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేద ప్రజలకు అందుతుందంటే అది భారత కమ్యూనిస్టు పార్టీ పోరాట ఫలితమే అన్నారు ,సీపీఐ జిల్లా 24వ మహసభలు ఆంధ్ర రాష్ట్ర మొదటి రాజధాని కర్నూలు నగరంలో ఆగష్టు 9,10,11 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభల విజయవంతం కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శిలు సి.మహేష్, డి.శ్రీనివాసరావు, ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశు, చంద్రశేఖర్, ఆటో వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్, నగర అధ్యక్ష కార్యదర్శులు రాము, కృష్ణరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు నగర కార్యదర్శి బీసన్న, నగర నాయకులు అఖిల్, కలాకర్ ,శివ ,ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గిడ్డమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు రేణుక, నగర అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్రమ్మ, భారతి , నగర నాయకులు వెంకటేశ్వరమ్మ సులోచనమ్మ పావని,సుధా హెూటల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పురుషోత్తం, అంజి సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు భద్ర కుమారు, నాగరాజు అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదమని తెలిసినా..

తప్పని ప్రయాణం

విశాలాంధ్ర-హొళగుంద: హొళగుంద వద్ద ప్రవహించే కాలువ 184 కిలోమీటర్ వద్ద ఏర్పాటు చేసిన ఫుట్ బ్రిడ్జి మరమ్మతు చేయాలని ప్రజలు డిమాండ్ చేశారు. ఇనుప ఫుట్ బ్రిడ్జ్ వల్ల రైతులు, ప్రజలు, అధికారులు రాకపోకలు కొనసాగించేవారు. వ్యవసాయ పనులకు వెళ్లి వ్యవసాయ కూలీలు ఫుట్ బ్రిడ్జ్ మీద తిరిగేవారు. ఇనుప ఫ్రూట్ బ్రిడ్జి కంబీలను ఎవరు ఆకతాయిలు విరగ్గొట్టడంతో రాకపోకలకు ఇబ్బంది కలిగిందని ప్రజలు గురువారం తెలిపారు. ప్రమాదమని తెలిసినా తప్పని ప్రయాణంగా మారిందని ఇనుప బ్రిడ్జ్ కంభిలు విరిగిపోవడం వల్ల ఎప్పుడు కాలువలో పడి పోతామని భయం ఉందని ప్రజలు ఆందోళన చెందారు. పైన పశువులు, గొర్రెలు, మేకలు పోతున్నాయి అని ఆకస్మాత్తుగా కాలువలో పడిపోతే ఆర్థికంగా నష్టపోతామని పశువుల యజమానులు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని ఇనుప ఫుట్ బ్రిడ్జ్ మరమ్మతు చేసి రాకపోకలకు అనుకూలం చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర - గోనెగండ్ల : మండల సమితి ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ 2025 - 2026 సంవత్సరపు సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏపీ మోడల్ పాఠశాల నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షుడు మునిస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం నీరుగారుతో ప్రైవేట్ కార్పొరేట్ విద్యారంగాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. ప్రభుత్వ విద్యారంగా సంస్థలు సమస్యలకు నిలయంగా మారాయని అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇప్పటికైనా స్పందించి రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ సంస్థల్లో ఖాళీగా ఉన్నటువంటి ఉపాధ్యాయ పోస్టులు, వెంటనే భర్తీ చేయాలి. ఏఐఎస్ఎఫ్ నాయకులు అన్వర్, భాష సమీర్, అశోక్, ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

మౌలాన అబ్దుల్ కలాం ఆజాద్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ ఇంటర్నేషనల్ అవార్డు..

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : అల్-హాఫీజ్ అకాడమీ ఫర్ కల్చర్,పీస్, లిటరేచర్ అండ్ ఆర్ట్స్-అరబ్ రిపబ్లిక్ ఆఫ్ ఈజిప్ట్ సంస్థ వారు విద్యా రంగంలో విశిష్ట మైన సేవలను అందించినందుకు గాను 600 మంది విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించు కోవడానికి, ఉపాధి కల్పనకు చేసిన కృషికి గాను, స్వర్ణాంధ్ర 2047లో పాల్గొని ముఖ్యమంత్రిచే ప్రశంసా పత్రాన్ని అందుకున్నందుకు, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలలో 82.02 శాతం ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా కర్నూలులోని ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యస్ నాగస్వామి నాయక్‌కు "మౌలాన అబుల్ కలాం ఆజాద్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ ఇంటర్నేషనల్ అవార్డు"ను ఛైర్మన్ మహమ్మద్ అహమ్మద్ అబ్దుల్ హాఫీజ్ బుధవారం మెయిల్ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది ప్రిన్సిపాల్‌ను అభినందించారు.

కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డికి సన్మానం

విశాలాంధ్ర - గోనెగండ్ల : కర్నూలు జిల్లా కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డికి మార్యదపూర్వ ంగా కలిసి మాజీ సర్పంచ్ రహిమ్ తుల్లా, విష్ణు వర్ధన్ రెడ్డికి శాలువా, పుష్పగుచ్ఛంతో గురువారం సన్మానం చేశారు. అనంతరం మండలంలో ఉన్న సహకార సంఘాలకు రైతు రుణాలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని మాజీ సర్పంచ్ రహిమ్ తుల్లా కోరారు. చాంద్ భాష, రజాక్, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో తాగునీటికి పరిష్కకారం

విశాలాంధ్ర - ఓర్వకల్లు : నన్నూరు గ్రామ ప్రజల సౌకర్యార్థం ఎమ్మెల్యే గౌరుచరిత రెడ్డి చొరవతో తాగునీటికి పరిష్కారం జరిగిందని గ్రామంలో ప్రభుత్వ నిధులతో నూతన బోరు పూజ కార్యక్రమం గురువారం జరిగింది. టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు తలరివిజేయుడు,టీడీపీ నంద్యాల పార్లమెంట్ మైనారిటీ ఉపాధ్యక్షులు ఖాజా మియ్యలు హర్షం వ్యక్తం చేశారు. నీరు పుష్కళంగా పడటంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. పాణ్యం మైనారిటీ కార్యదర్శి హుస్సేన్ సర్కార్, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు యస్.షంషుద్దీన్ ,పార్టీ నాయకులు సన్యాసి అయ్యన్న ,కటిక హుసన్, షేక్ షేరా, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రోడ్లపై కాదు.. అసెంబ్లీలో పోరాడాలి

టీడీపీ ఇంచార్జి వీరభద్ర గౌడ్..

విశాలాంధ్ర - ఆస్పరి : కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆలూరు టీడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం మండల కేంద్రంలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వీరభద్ర గౌడ్ పాల్గొనగా టిడిపి మండల నాయకులు పెద్ద ఎత్తున బాలసంచా పేల్చి ఘన స్వాగతం పలికారు. చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టిడిపి నాయకులు వీరభద్ర గౌడ్‌ను గజమాలతో సత్కరించారు. వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఏడాదిలో ఎన్నో సంక్షేమ పథకాలు వేల కోట్ల అభివృద్ధికి నిధులు తీసుకు వచ్చే అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. ఆస్పరి మండలంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే విరుపాక్షి వచ్చి ఇదే అంబేద్కర్ సర్కిల్లో నిరసన చేపట్టడం చాలా సిగ్గుచేటు అన్నారు. ఆలూరు ప్రజలు ఎమ్మెల్యే విరుపాక్షిని గెలిపించింది రోడ్లపై ధర్నాలు, నిరసనలు చేయడానికి కాదని, అసెంబ్లీలో నిరసన చేపట్టి నిధులు సాధించుకురా అంటూ ఎమ్మెల్యే విరుపాక్షికి చురక లంటిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ఆశీస్సులతో ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా పాటుపడతానని, కార్యకర్తలే నా బలమని, వారికి అందుబాటులో ఉండి సమన్వయంతో ముందుకు వెళ్లి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. బిజెపి తాలూక ఇన్చార్జి దుమ్మ వెంకటరాముడు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శేషాద్రి నాయుడు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నిర్మాణపు వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి

- కర్నూలుకు 'క్లీన్ అండ్ గ్రీన్ సిటీ' పేరు తెద్దాం
- ప్రతి సచివాలయ పరిధిలో పర్యవేక్షక బృందం
- పారిశుద్ధ్య నిర్వహణకు సమన్వయంతో పనిచేయాలి
- డ్రైనేజీ కాలువల్లో తాగునీటి పైప్‌లైన్లను తొలగించాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలో వ్యర్థాల నిర్వహణ (సి,డివేస్టేజ్)కు తీసుకొచ్చిన నూతన విధానాన్ని పకడ్బందీగా అమలు చేసి, కర్నూలుకు 'క్లీన్ అండ్ గ్రీన్' పేరు తీసుకొద్దామని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగర పాలక సమావేశ భవనంలో పట్టణ ప్రణాళిక, పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, ప్లానింగ్, శానిటేషన్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆగస్టు 1నుండి నిర్మాణ వ్యర్థాల నిర్వహణకు సరికొత్త విధానం తీసుకొస్తున్నామని, దీనిని అధికారులు, సిబ్బంది సమన్వయంతో అమలు చేయాలని ఆదేశించారు. వ్యర్థాల సేకరణకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి, ట్రాక్టర్‌కి రూ.500 టిప్పర్‌కి రూ.1,000 చొప్పున యజమానులు రవాణ చార్జీలను చెల్లించాల్సి ఉంటుందన్నారు. వీటి కోసం ప్రత్యేక నెంబర్ ఏర్పాటు చేస్తామని, ఈ విధానం గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ప్రతి సచివాలయ పరిధిలో ముగ్గురు కార్యదర్శులు బృందంగా ఏర్పడి, క్షేత్రస్థాయిలో సి,డి వేస్టేజ్ నిర్వహణను పర్యవేక్షించాలని ఆదేశించారు. త్వరలో వార్డులకు నోడల్ అధికారులను నియమిస్తామని, వారి ద్వారా వార్డుల్లో అన్ని పనులను పర్యవేక్షించేలా చర్యలను తీసుకుంటామని చెప్పారు. అదేవిధంగా డ్రైనేజీ కాలువల్లో తాగునీటి పైప్‌లైన్లను తొలగించాలని ఆదేశించారు. నగర ప్రజలు ఈ విధానానికి సహకరించాలని, క్లీన్ అండ్ గ్రీన్ సిటిగా మార్చేందుకు తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - కోడుమూరు : సంక్షేమం,అభివృద్ధి కూటమి ప్రభుత్వ చేయమని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. గురువారం మండల పరిధిలోని చిల్లబండ గ్రామంలో మండల కన్వీనర్ కే రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. గురువారం చిల్లబండ గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి టిడిపి నాయకులు భాష,షేక్ సత్తార్ లు ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో చేపట్టిన సంక్షేమం అభివృద్ధిపై ప్రజలకు వివరించారు. అర్హులై ఉండి పథకాలు పొందని లబ్ధిదారులకు మళ్లీ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 5వేలు,కేంద్ర ప్రభుత్వం 2వేలు కలిపి 7వేలు రైతుల ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ ఛైర్మన్ అక్బర్ బాషా,షేక్ వలి,ఉప్పరి లక్ష్మన్న, సుదకర్,గంట సుభాన్,మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యాధికారి సేవలు మరువలేనివి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల విద్యాధికారిణి-1 సువర్ణల సునియం సేవలు మరువలేనివని టిడిపి రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు నరవ శశిరేఖ, ఎంపీపీ శ్రీ విద్య, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక రేయిన్ బో ఇంగ్లీషు మీడియం పాఠశాలలో మండల విద్యాధికారి రామ్మూర్తి 2 ఆధ్వర్యంలో మండల విద్యాధికారిణి సువర్ణల సునియం పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారిణి దంపతులకు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ విజేంద్రరెడ్డి, ఎంపీడీఓ ప్రభావతి దేవి, మండల విద్యాధికారులు మొహియుద్దీన్, ఆంజనేయులు,మధుసూదన్ రాజు, శోభారాణి, కోమలా దేవి, సునీలమ్మ, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ పి రాఘవేంద్ర, ప్రధానోపాధ్యాయులు ఉమా రాజేశ్వరమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై వాడివేడి చర్చ

కౌన్సిలర్ల ప్రశ్నలకు సమాధానం ఇవ్వని అధికారులు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు నగర పంచాయతీలో అక్రమంగా నిర్మిస్తున్న బిల్డింగులపై కౌన్సిల్ సమావేశంలో వాడివేడి చర్చ కొనసాగింది. గురువారం నగర పంచాయతీ కార్యాలయంలో ఛైర్మన్ జూలూపాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మేనేజర్ విజయలక్ష్మి హాజరు కాగా కమిషనర్ రమేష్ బాబు, ఏఈ కృపాకర్, టౌన్ ప్లాన్ అధికారులు గైర్హాజరయ్యారు. దీంతో మండిపడిన కౌన్సిలర్లు పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం ధ్యేయంగా నిర్వహించే సమావేశానికి ఉన్నతాధికారులు హాజరు కావడం ఏంటని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ దస్తగిరి మాట్లాడుతూ పట్టణంలో అక్రమంగా బిల్డింగులు నిర్మిస్తుంటే అధికారులు తమకేం తెలియనట్టు మౌనంగా ఉంటూ నగర ఖజానాకు గండి కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల కట్టే నిర్మాణాలను అడ్డుకుంటారని పెద్దలు కట్టుకునే బిల్డింగులకు ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తూ జేబులు నింపుకుంటున్నారని మండిపడ్డారు. అధికారుల నిర్లక్ష్యంతో నగర పంచాయతీ అభివృద్ధి చెందక ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఉందని అన్నారు. గూడూరులో నిర్మించే అక్రమ బిల్డింగులను అడ్డుకోవాలని లేనిచో ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు వెనకాడమని నగర పంచాయతీ రెండవ వైస్ ఛైర్మన్ బోయ లక్ష్మన్న, కౌన్సిలర్ దస్తగిరి, బజారి, టిడిపి కౌన్సిలర్ కలాము, బుడంగిల్ హెచ్చరించారు. అక్రమంగా చేపట్టే బిల్డింగ్ యజమానులకు ఇప్పటికే నోటీసులు ఇచ్చామని ఇకనుండి అన్ని అక్రమ కట్టడాలను అడ్డుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కౌన్సిలర్లకు నగర పంచాయతీ మేనేజర్ విజయలక్ష్మి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎల్ల నాగమ్మ, తదితరులు ఉన్నారు.

జిల్లా స్థాయి యోగా పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : కర్నూలు జిల్లా యోగాసన చాంపియన్ షిప్ పోటీలను డాక్టర్.శంకర్ శర్మ ప్రారంభించారు. గురువారం నగరంలోని అవుట్ డోర్ స్టేడియంలో జరిగిన ఈపోటీల ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్.శంకర్ శర్మ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా భారతదేశంలోనే ప్రారంభం అయ్యిందని పురాణాల్లో సైతం వివరించడం జరిగిందన్నారు. విద్యార్థులు యోగా చేయడం వల్ల జ్ఞాపక శక్తి పెరిగి చదువుల్లో రాణిస్తారని తెలిపారు. ఈపోటీల్లో విజేతలు రాష్ట్ర స్థాయిలో ఆగస్టు21న విజయవాడలోజరిగే పోటీల్లో పాల్గొంటారు.ఈకార్యక్రమంలో శివరాజ్, ఈ.ప్రభాకర్, అంజనీ భూషణ, హర్ష వర్ధన్, రామాంజనేయులు, చిన్న సుంకన్న, హరి నాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ సెక్రటరీని సన్మానించిన ఛైర్మన్

విశాలాంధ్ర - నందవరం : నందవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సెక్రెటరీగా ఉద్యోగం చేస్తున్న సుదర్శనం పదవి విరమణ పొందడంతో ఛైర్మన్ ధర్మాపురం గోపాల్, టిడిపి మండల అధ్యక్షులు ఖాసిం వలిలు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందవరం సొసైటీలో 30 సంవత్సరాలుగా వివిధ స్థాయి ఉద్యోగాల్లో పనిచేస్తూ రైతన్నలకు సహాయ సహకారాలు అందించి, మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చుకున్నారన్నారు. ఉద్యోగం చేసే ప్రతి అధికారి ప్రజల మన్ననలు పొందడం అంటే అంత సులభం కాదని, ఆ పనిని సుదర్శనం చేసి ప్రజల్లో మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారన్నారు. ఆయన శేష జీవితం ఎంతో సంతోషంగా కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు ఎల్లప్ప, డైరెక్టర్లు భీమ శేఖర్ మహేష్, తోటి సిబ్బంది వేణుగోపాలరావు, ప్రతాప్, వీరేష్, మల్లికార్జున, భరత్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడు మృతికి సంతాపం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండలం జులకల్ గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నేత కె.సత్యనారాయణ రెడ్డి (67) బుధవారం హఠాన్మరణం చెందారు. కోడుమూరు మాజీ ఎమ్మెల్యే యం.మణిగాంధీ, గూడూరు మునిసిపల్ ఛైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి ఎల్ వెంకటేశ్వర్లు, గూడూరు పట్టణ వైసీపీ కన్వీనర్ జె ఆబెల్ గురువారం సత్యనారాయణ రెడ్డి భౌతికయానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. సత్యనారాయణ రెడ్డి మృతి పట్ల పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేత పోలకల్ ప్రభాకర్ రెడ్డి, గూడూరు పట్టణ కౌన్సిలర్ విజయుడు, బజారి, గూడూరు పట్టణ వాల్మీకి ఉపాధ్యక్షుడు మూలగిరి మద్దిలేటి తదితరులు పాల్గొని సత్యనారాయణ రెడ్డి మృతికి విచారం వ్యక్తం చేసి భౌతిక యానికి నివాళులర్పించారు.

కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 2న నిర్వహించే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ గురువారం ఆదోని పురపాలక సమితి,మండల సమితి, కౌతాళం మండల సమితిల ఆధ్వర్యంలో విడివిడిగా ముఖ్య నాయకుల సమావేశాలు నిర్వహించారు. సమావేశంలో ఎస్టీయూ మాజీ రాష్ట్ర కౌన్సిలర్ లోక్య నాయక్, ఎస్టీయూ రాష్ట్ర పురపాలక కన్వీనర్ వీరచంద్ర యాదవ్, ఎస్టీ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎంసి సుంకన్న,జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ నాయుడు,ఎస్టియు సీనియర్ నాయకుడైన సూర్యుడు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినప్పటికీ ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యల పరిష్కారంలో ముందడుగు వేయలేదని విమర్శించారు. ఇటీవల ప్రమోషన్, బదలీ పొందిన ఉపాధ్యాయులకు రెండు నెలలుగా జీతాలు అందడం లేదన్నారు. సమావేశంలో ప్రహల్లాద, సుధాకర్,శ్రీరాములు,మండల అధ్యక్షుడు రామకృష్ణ, ఆంజనేయ, కోటేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాల పేరుతో

ఎమ్మెల్యే రాజకీయం

పట్టణాభివృద్ధికి కౌన్సిల్ కట్టుబడి ఉంది

విశాలాంధ్ర - ఆదోని : అక్రమ కట్టడాల పేరుతో కక్ష సాధింపు రాజకీయాలు చేస్తే సహించేది లేదని, తిమ్మారెడ్డి బస్టాండ్‌లోని దుకాణాలను తొలగించేందుకు యత్నిస్తే కౌన్సిలర్లు అందరూ రోడ్ ఎక్కాల్సి వస్తుందని వైకాపా మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహులు అన్నారు. గురువారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో 37 అంశాల అజెండాతో పాటు 3 అంశాల టేబుల్ అజెండాపై కౌన్సిల్ సమావేశం మున్సిపల్ ఛైర్ పర్సన్ సిహెచ్ లోకేశ్వరి అధ్యక్షతన జరిగింది. కక్ష సాధింపులో భాగంగా తిమ్మారెడ్డి బస్టాండులో జీవనం సాగిస్తున్న వందలాదిమంది కుటుంబాలు అక్రమ కట్టడాలు తొలగించాలని ఎవరు ఫిర్యాదు చేస్తే హుటాహుటిన మున్సిపల్ అధికారులు కట్టడాలను కూల్చేందుకు వెళ్లారని మున్సిపల్ కమిషనర్ కృష్ణ, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ బాల మద్దయ్యను వైస్ ఛైర్మన్ నరసింహులు ప్రశ్నించారు. అధికారంలో ఉన్న కూటమి ఎమ్మెల్యే మాటలు విని నిబంధనలు పాటించకుండా విధులు నిర్వహిస్తే నష్టపోయేది ఉద్యోగులేనని అన్నారు. పట్టణంలో రోజురోజుకు కుక్కలు అధికమవుతున్నాయని, ప్రజలు కుక్కల కాటుకు గురవుతూ అనారోగ్యాల బారిన పడుతున్నారని, విద్యార్థినీ, విద్యార్థులు కుక్కల బెడద తట్టుకోలేక అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని పాఠశాలలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని వైస్ ఛైర్మన్ మహమ్మద్ గౌస్, కౌన్సిలర్ సందీప్ రెడ్డి, రఘునాథ్ రెడ్డిలు కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. ఆదోని ప్రజల దాహార్తి తీర్చే బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ శాశ్వత పరిష్కారం రూ.65 నుండి 70 కోట్లు అవుతోందని డి పి ఆర్ సమర్పించిన ఏజెన్సీలకు మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి డబ్బులు మంజూరు చేసేందుకు కౌన్సిల్ ఆమోదించడం జరిగిందని, పట్టణాభివృద్ధికి వైకాపా కౌన్సిల్ కట్టుబడి ఉందని, వైకాపా కౌన్సిల్ మద్దతు లేకుండా అభివృద్ధి చేయడం సాధ్యం కాదని ఎమ్మెల్యే తెలుసుకోవాలని వైస్ ఛైర్మన్ నరసింహులు, 36వ వార్డు కౌన్సిలర్ సందీప్ రెడ్డి అన్నారు. ప్రతి వార్డులో అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం తెలపడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపడుతున్న అత్యవసర పనులకు కూడా జనరల్ ఫండ్ నుండి కౌన్సిల్ నిధులు కేటాయిస్తుందని, ఎమ్మెల్యేకి భయపడి కొంతమంది అధికారులు కౌన్సిలర్లకు కనీసం ప్రోటోకాల్ పాటించడం లేదని వైస్ ఛైర్మన్, కౌన్సిలర్లు కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. హుటా హుటిన పట్టణంలోని రోడ్ల ప్యాచులు వెంటనే చేపట్టాలని వైస్ ఛైర్మన్ అధికారులను కోరారు. ప్రతిరోజు చెత్త సేకరణ చేసే మున్సిపల్ కార్మికులకు అత్యవసరమైన పనిముట్లతో పాటు పుష్కాట్లు త్వరగా తెప్పించాలని కౌన్సిలర్లు సందీప్ రెడ్డి, రఘునాథ్ రెడ్డిలు కోరారు. ఛైర్ పర్సన్ చొరవతోనే కౌన్సిల్ సమావేశానికి తహసిల్దార్ రమేష్ తో పాటు, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్లు, అన్ని విభాగాల అధికారులు హాజరు కావడంపై కౌన్సిలర్లు హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ కృష్ణ మాట్లాడుతూ తన పరిధిలో ఉన్న, దృష్టికి వచ్చిన సమస్యలపై వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తూ పట్టణ అభివృద్ధికి పాటుపడుతున్నానని అన్నారు. తిమ్మారెడ్డి బస్టాండు అక్రమ కట్టడాలపై ట్రాఫిక్ సమస్య ఉందంటూ ఫిర్యాదు రావడంతోనే అక్రమ కట్టడాలను తొలగించేందుకు ప్రయత్నించడం జరిగిందని టిపిఓ బాలమద్దయ్య కౌన్సిల్‌కు సమాధానం ఇచ్చారు. పట్టణంలో కుక్కల బెడద తగ్గించేందుకు ఆపరేషన్లు చేస్తున్నామని, రోడ్డుకు అడ్డంగా ఉన్న పశువులను తరలించడం జరిగిందని, కుక్కల బెడదను పూర్తిస్థాయిలో తగ్గించేందుకు ప్రయత్నిస్తానని మెడికల్ హెల్త్ ఆఫీసర్ సందీప్ కౌన్సిల్‌కు సమాధానం ఇచ్చారు. మున్సిపల్ ఇంజనీర్ సత్యనారాయణ రావు, ఆర్వో నాసిర్ హుస్సేన్, డిఈ వెంకట చలపతి, రామ్మూర్తి, ఏవో రవిచంద్ర, ఏఈ బ్యులా, డెలికేషన్ ఏఈలు పావని,భువనచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అరికెర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం తనిఖీ

విశాలాంధ్ర - ఆలూరు : ఆలూరు మండలంలోని అరికెర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను గురువారం డిసిఓ శ్రీదేవి అకస్మాకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురుకులంలో పాఠశాల,కళాశాలను సౌకర్యాలు విద్యా బోధనపై ఆరా తీశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గురుకులంలో ఉంటున్న పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థినుల సంఖ్య తదితర వివరాలను ప్రిన్సిపాల్, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. సౌకర్యాల కల్పన కోసం ప్రత్యేక కృషి చేస్తోందని, అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా విద్యార్థులకు వసతులు కల్పించాలని ఆదేశించారు. అలాగే విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యతతోపాటు రుచికరమైనవిగా ఉండాలని సూచించారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే తన దృష్టికి తేవాలని విద్యార్థినులకు సూచించారు. అన్ని వివరాలతో కూడిన నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందిస్తానని ఆమె తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 01, ఆగస్టు 2025

ప్రమాదకరంగ బావి

విశాలాంధ్ర-హొళగుంద: హొళగుంద నుండి హెన్నూరు కొట్టాల్‌కు వెళ్లే ప్రస్తుతం మధ్యలో వ్యవసాయ బావి ప్రమాదకరంగా ఉన్నదని ప్రజలు గురువారం విలేకరులకు తెలిపారు. బావి పక్కనే నాలుగు కోట్లతో కొత్తరోడ్డును అధికారులు వేసిన బావి పక్కన ఎలాంటి రక్షణ గోడ నిర్మించలేదని వాపోయారు. రోజు వందలాదిమంది ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు ప్రజలు రాకపోకలు చేస్తున్నారు. వాహనాలు అదుపుతప్పి బావిలో పడితే మరణమే గతి అని ప్రజలు ఆందోళన చెందారు. గతంలో వ్యవసాయ భావినీటిని రైతులందరూ తాగే వారిని బావిలో నీరు అధికంగా ఉండేవని బోర్లు వేయడం వల్ల నీరు బావిలో నిలబడడం లేదని యువకులు తెలిపారు. ఎంతో శ్రమ వహించి బావిని తవ్వి బావి చుట్టూ రాతి కట్టడం నిర్మించిన ఇప్పటి వరకు చెక్కు చెదరకుండా ఉంది. ఎలాంటి ఆలన పాలన లేకపోయినా బావి రాతి కట్టడాలు కూలకుండ ఉన్నాయని రైతులు తెలిపారు. వ్యవసాయ బోరులను నిలిపివేస్తే బావిలో నీరు అధికంగ నిలువ ఉంటాయని అన్నారు. బావి పక్కనే కొత్త రోడ్డు వేయడం వల్ల ప్రజలు బయం భయంగ నడుస్తున్నారు. ప్రజలు త్రాగునీటి కోసం ఉపయోగించే భావి వద్ద రక్షణ గోడ నిర్మించాలని, బావి వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలనీప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

పరిశ్రమల స్థాపనకు గడువు లోపు అనుమతులు మంజూరు చేయాలి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : పరిశ్రమల స్థాపనకు వీలుగా ఆయా శాఖలు నిర్దేశించిన గడువు లోపు అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్‌డెస్క్ పోర్టల్ ద్వారా మే 30వ తేది నుండి జూలై 30 వ తేది వరకు 870 దరఖాస్తులు రాగా 858 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందన్నారు.మిగిలిన 12 దరఖాస్తులకు కూడా గడువులోపు అనుమతులను మంజూరు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్‌కు సంబంధించి 10, కర్మాగారాల విభాగానికి సంబంధించి 1, భూగర్భ జలశాఖ కు సంబంధించి 1 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటికి వేగవంతంగా అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.పిఎం విశ్వకర్మ కు సంబంధించి 1234 దరఖాస్తులు మంజూరు కాగా ఇందులో 989 యూనిట్లకు రుణాలు మంజూరు అయ్యాయని, మిగిలిన వాటికి కూడా రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎల్డిఎంను ఆదేశించారు. ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ కు సంబంధించి గత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించిన విధంగానే ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రూ.26 లక్షల 22 వేల రూపాయల పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం పరిశ్రమలకు ప్రోత్సాహకాల్లో భాగంగా 12 క్లెయిమ్‌లకు రూ.26 లక్షల 22 వేల రూపాయలకు ఆమోదం తెలపడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పెట్టుబడి రాయితీ క్రింద 12 క్లెయిమ్స్‌కు రూ.26,22,398లు పారిశ్రామిక ప్రోత్సాహకాల కింద ఆమోదం తెలపడం జరిగిందన్నారు.కేటగిరీల వారీగా జనరల్ కేటగిరీలకు 10, ఎస్సీలకు 2,మొత్తంగా 12 మందికి ప్రోత్సాహకాలు మంజూరు చేశామని కలెక్టర్ వివరించారు.సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం జవహర్ బాబు, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ కిషోర్ కుమార్ రెడ్డి, ఎల్డీఎం రామచంద్ర రావు, ఐలా ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్‌రెడ్డి, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, జిల్లా దళిత్ ఇండస్ట్రీస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ దిలీప్ కుమార్, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ పథకం

- జిల్లాలో 2.07 లక్షల మంది రైతులకు లబ్ది

- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా..

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ప్రభుత్వం ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి సచివాలయం నుంచి అన్నదాత సుఖీభవ పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీసిలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆగస్టు 2వ తేదీ అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ పథకానికి సంబంధించి నంద్యాల జిల్లాలో 2.07 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద మొదటి విడతలో 5వేలు, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద 2వేలు, మొత్తం కలిపి ఒక్కొక్క రైతుకు 7000 రూపాయలు రైతుల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకానికి సంబంధించి రైతుల నుంచి ఎటువంటి వ్యతిరేకత తలెత్తకుండా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో వరి పంటలకు సంబంధించి రైతులందరూ పంటల బీమా ఆగస్టు 15 తేదీ లోపల మీ దగ్గరలోని రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రీమియం చెల్లించి పంటల బీమా చేయించుకోవాలన్నారు.

రీ సర్వే ప్రాజెక్ట్‌పై వీఆర్వోలకు శిక్షణ

విశాలాంధ్ర - ఆదోని : ఆదోని డివిజన్ పరిధిలోని రీ సర్వే ప్రాజెక్ట్ ద్వారా 62 గ్రామాలకు జరగవలసిన రీ సర్వే పనులపై ఎఫ్.పి.ఓ.ఎల్.ఆర్ (ఫీల్డ్ ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్) అధికారులకు శిక్షణా కార్యక్రమం గురువారం సబ్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ రీ సర్వే ద్వారా గ్రామాల భూ సరిహద్దులను సరిచేసి ప్రజలకు పారదర్శకమైన భూ రికార్డులు అందించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. శిక్షణ పొందిన అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి సర్వే ప్రక్రియలో సహకారం పొందాలని సూచించారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయ్యాక భూ వివాదాలు తగ్గి, శాశ్వతమైన భూ పత్రాలు అందుతాయని వివరించారు.

మండల విద్యాధికారిగా రాజా రామ్మోహన్

విశాలాంధ్ర-పత్తికొండ: పత్తికొండ మండల విద్యాశాఖ అధికారిగా రాజా రామ్మోహన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యాయ సంఘాలు, వ్యాయామ ఉపాధ్యాయులు ఎంఈఓ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణం కోసం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

ప్రధానోపాధ్యాయుడి సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర- ఆదోని రూరల్: మండలంలోని ఆరెకల గ్రామంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి విశ్రాంతి ప్రధానోపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం సేవలు చిరస్మరణీయమని మాజీ విద్యా కమిటీ చైర్మన్, వైయస్సార్సీపి మండల సీనియర్ నాయకులు ముసనపల్లి నాగరాజు అన్నారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముసనపల్లి నాగరాజు మాట్లాడుతూ పేద విద్యార్థులను మంచి ప్రయోజకులను చేయాలంటే చదువు వల్లే సాధ్యమని నమ్మిన ఏకైక వ్యక్తిగా కొనియాడారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించే దిశలో తన వంతుగా కృషిచేసిన ప్రధానోపాధ్యాయుడికి రుణపడి ఉంటామని విజ్ఞప్తి చేశారు. ఇటువంటి ప్రధానోపాధ్యాయుడు సేవలో మరి కొన్ని రోజులు ఉండి ఉంటే బాగుండేదని పేర్కొన్నారు. విద్యార్థులకైన తల్లిదండ్రుల కైనా ప్రధానోపాధ్యాయుడుగా కాక మంచి మిత్రుడుగా మంచితనంతో ఆకట్టుకునే వారని అన్నారు.

వైభవంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని జాలవాడి గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట వేడుకలు గురువారం వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి వేదపండితులు మంత్రోచ్చరణాల మధ్య వాల్మీకి మహర్షి విగ్రహానికి హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.టిడిపి రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి,రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి సోదరుడు రామకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి,జనసేన పార్టీ మంత్రాలయం ఇంచార్జీ లక్ష్మన్న లు వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మానవాళికి రామాయణం రాసిన మహానుభావుడు ఆదివాసీ వాల్మీకి మహర్షి జీవితం అన్నారు. వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శ ప్రాయమన్నారు. ఈ వేడుకల్లో రాఘవేంద్ర రెడ్డి కుమారుడు రాకేష్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు మీసేవ ఆంజనేయ, కందనాతి నరసప్ప, నాయకులు దశరథరాముడు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కూచిపూడి విద్యార్థులను అభినందించిన టీజీ వెంకటేష్

విశాలాంధ్ర - కర్నూలు : నేషనల్ యూత్ ప్రాజెక్టు వారు నిర్వహిస్తున్న భారత్‌కి సంతాన్ కార్యక్రమానికి కర్నూలు జిల్లా నుంచి ఎంపికైన టీజీవి ఫైన్ ఆర్ట్స్ అకాడమీకి చెందిన కూచిపూడి విద్యార్థినులను మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ గురువారం అభినందించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ, భారత్ కి సంతాన్ కార్యక్రమానికి దక్షిణ భారతదేశం నుంచి మొత్తం 14 మందిని ఎంపిక చేయగా అందులో కర్నూల్ నగరానికి చెందిన ముగ్గురు అమ్మాయిలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున ఎన్నిక కావడం మన కర్నూలు జిల్లాకే గర్వకారణం అని అన్నారు.భారత్ కి సంతాన్ కార్యక్రమానికి ఎన్నికైన మీరు నేషనల్ యూత్ ప్రోగ్రాం వారు నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొంటూ దేశంలో ఉన్న వివిధ భాషలు వాటి సంస్కృతి సంప్రదాయాలను వివరిస్తూ ప్రదర్శనలు ఇవ్వాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా మీరు ఇప్పటికే కేరళ రాష్ట్రంలో ఉన్న తిరుచూరులో శిక్షణ పొంది రావడం అభినందనీయమన్నారు. అలాగే టీజీవి ఫైవ్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు డాక్టర్ కేవీ భార్గవ్ కుమార్ 14 దేశాలతో కూడిన సౌత్ ఏసియా సమైక్యత సంస్థ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎంపిక కావడం అభినందనీయమని టీజీ వెంకటేష్ అన్నారు. నేషనల్ యూత్ ప్రాజెక్టువరి భారత్‌కి సంతాన్ కార్యక్రమ నిర్వాహకుడిగా, అలాగే శిక్షకుడిగా ఎన్నిక కావడం మన జిల్లాకే గర్వకారణం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.వి భార్గవ్ కుమార్‌ను అలాగే భారత్‌కి సంతానం కార్యక్రమానికి ఎన్నికైన కూచిపూడి విద్యార్థులు లిఖిత, సత్యశ్రీ, మధుహాసికలను టీజీ వెంకటేష్ అభినందించారు.

విద్యార్థి దశ ఎంతో పవిత్రమైనది

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : విద్యార్థి దశ ఎంతో పవిత్రమైనదని ఈ విషయాన్ని చదువుకునే ప్రతి విద్యార్థి తెలుసుకొని ముందుకు సాగాలన్నారు. ప్రతిష్టాత్మకమైన సిల్వర్ సెట్ కౌన్సెలింగ్‌ను రెండవ రోజు గురువారం క్లస్టర్ యూనివర్సిటీ ఇంచార్జ్ వీసీ ఆచార్య వి.వెంకట బసవరావు, ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాస్‌లు ప్రారంభించారు. అనంతరం వీసీ ఆచార్య వి.వెంకట బసవరావు మాట్లాడుతూ సమయం ఎంతో విలువైందని సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదివి ఉన్నతంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. సిల్వర్ జూబ్లీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాస్ మాటాడుతూ ఎంతోమంది మేధావులు ఈ కళాశాల నందు విద్యనభ్యసించి ఉన్నతంగా స్థిరపడ్డారని, మీరు కూడా వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. సిల్వర్ సెట్ లో ర్యాంకు సాధించిన విద్యార్థికి వీసీ, ప్రిన్సిపల్ సీట్ అలార్ట్ మెంట్ అర్హత పత్రం అందజేశారు. సెట్ కన్వీనర్ డాక్టర్ వాయిజ్ మాట్లాడుతూ రెండవ రోజు 300 మంది కౌన్సిలింగ్ కి హాజరయ్యారని, ఒక్క సీటుకు ముగ్గురు చొప్పున కౌన్సెలింగ్ కు పిలిచామని దాంట్లో మ్యాథమెటిక్స్ 27 సీట్లు, ఫిజిక్స్‌లో 27, కంప్యూటర్ సైన్స్‌లో 44 సీట్లు, కెమిస్ట్రీ లో 16 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించామన్నారు. నిర్ణీత గడువులో కౌన్సిలింగ్ వచ్చిన వారికే సీట్లు కేటాయిస్తామని రానివారికి సీట్లు ఉండవని ఆయన స్పష్టం చేశారు. నేడు బయాలజికల్ సైన్స్ గ్రూప్స్‌కి కౌన్సిలింగ్ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిల్వర్ జూబ్లీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ బిఆర్ ప్రసాద్ రెడ్డి,డీన్ నాగరాజ్ శెట్టి అధ్యాపకులు,ఓబులేసు,రాజశేఖర్, నరేంద్ర బాబు, అనూష, బంగారు బాబు,సురేష్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

హంద్రీనీవా నుండి ఆలూరు బ్రాంచ్ కెనాల్ కు సాగునీరు విడుదల

విశాలాంధ్ర-చిప్పగిరి: రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గుంటకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్ అన్నారు. గురువారం ఆలూరు బ్రాంచ్ కెనాల్ సాగునీటి సంఘం అధ్యక్షులు నగర డోన కిష్టప్ప ఆధ్వర్యంలో హంద్రీనీవా నుండి ఆలూరు బ్రాంచ్ కెనాల్ కు సాగు తాగు నీరు విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్ ముఖ్య అతిథులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా గుంటకల్లు సమీపంలోని జి కొట్టాల వద్ద హంద్రీనీవా కాలువకు వేద పండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జల హారతి ఇచ్చి నూతనముగా ఏర్పాటు చేసిన తూము నుండి నీటిని విడుదల చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రైతుల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఆలూరు బ్రాంచ్ కెనాల్ ఆయకట్టు కింద రైతులు సాగు చేసిన పంటలకు సకాలంలో సాగు నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. రైతులు సాగు చేసిన పంటలు మంచి దిగుబడి నిచ్చినప్పుడే అన్నదాతలు సుభిక్షంగా ఉంటారన్నారు. హంద్రీనీవా కాలువ నుండి ఆలూరు బ్రాంచ్ కెనాల్ కు సాగునీరు విడుదల చేయడం వల్ల నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు మండలంతో పాటు చిప్పగిరి, హోలహర్వి మండలాల ఆయకట్టు రైతులకు సాగు నీరు పుష్కలంగా అందుతుందన్నారు. కార్యక్రమంలో గుంతకల్లు ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, ఇరిగేషన్ ఈఈ వెంకటరమణ, డిఈ చంద్రశేఖర్, ఆలూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుమ్మనూరు నారాయణ, చిప్పగిరి ఎంపీటీసీ సభ్యురాలు రజని, రామదుర్గం తిమ్మయ్య, బెల్డోన గోవిందు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం చెక్ పోస్టు ఘటనపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : శ్రీశైలం చెక్ పోస్టు ఘటనపై ఆర్టీసీ డ్రైవర్ నూర్ అహ్మద్ కు జరిగిన అవమానంపై చెక్‌పోస్ట్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష డిమాండ్ చేశారు. స్థానిక జేఏసీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ శ్రీశైలం చెక్‌పోస్ట్ వద్ద సెక్యూరిటీ సిబ్బంది ముస్లిం డ్రైవర్‌ను టోపీ తీయాలని అవమానించడం సిగ్గుచేటు అన్నారు. హిందూ ముస్లింలు అన్నదమ్ముల లాగా ఉండే ఆంధ్ర రాష్ట్రంలో యూపీ పాలనను తలపించేలా మతోన్మాదం శక్తులు విజృంభిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వం, ఏకత్వంలో భిన్నత్వంల అన్నదమ్ముల వలె ఉంటున్న హిందూ ముస్లిం జాతుల మధ్య మతోన్మాదాన్ని రెచ్చగొట్టేలా పరమత సహనాన్ని పాటించకుండా మైనార్టీలే లక్ష్యంగా మైనార్టీలపై దాడులను పూరిగులిపేలా రాష్ట్రంలో పరిస్థితిలో కనపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పద్ధతిని మొగ్గ దశలోనే నిర్మూలించకుంటే ఇది మహమ్మారిలా మారి మొత్తం రాష్ట్రంలో అలజడి లేపుతుందని ప్రజాసంఘాల, కుల సంఘాల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఘటనపై ఇప్పటికే ముస్లిం మైనార్టీ సంఘాలు భగ్గుమంటున్నాయనీ కేవలం ముస్లిం మైనార్టీ వర్గాలే కాకుండా సెక్యులర్ వాదులు సైతం ఈ ఘటనపై తీవ్ర అభ్యంతరాలను ఆందోళనలను వ్యక్తం చేస్తున్నాయనీ అన్నారు. ఈ నేపథ్యంలోనే ఇలాంటి ఘటనల వల్ల కుల మతాల మధ్య చిచ్చులేగే అవకాశం ఉన్నందున ఇలాంటి ఘటనలు తిరిగి పురాణావృతం కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రజక సంఘం నాయకులు ఆమడాల రమణ, మాలల సంక్షేమం అభివృద్ధి సంఘం నాయకుడు యేసు, ఎస్డిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోసానికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్ : "బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ" కార్యక్రమం గురువారం పట్టణంలోని 17వ, 18వ వార్డుల్లో నిర్వహిం చబడింది. పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక ఆదేశాల మేరకు పార్టీ పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప అధ్యక్షతన 17వ వార్డు కౌన్సిలర్ సంధ్యారాణి, వార్డు ఇంచార్జ్ రామాంజిని రెడ్డి, 18వ వార్డు ఇంచార్జ్ బోయ సోమేశ్ ఆధ్వర్యంలో చేశారు. అధికారానికి ఆశపడి చంద్రబాబు నాయుడు ప్రజలకు వందల హామీలు ఇచ్చి అవి అమలు చేయకు ండా మోసం చేసిన పూర్వాపరాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల న్నారు. మోసం చేయడం చంద్రబా బుకు జన్మహక్కులా మారిందని, ఆయనను "మోసా నికి బ్రాండ్ అంబాసిడర్" అనడంలో ఏ మాత్రమూ అతిశయోక్తి లేదని విమర్శించారు. నాయకులు ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను గుర్తు చేసి, వాటి అమలులో ఎదురైన మోసాన్ని ప్రజలకు వివరిం చారు. ప్రతి ఇంటి వద్ద క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి, కుటుంబాలకు తలపెట్టిన నష్టాన్ని వివరిం చారు. కొనసాగుతుందన్నారు. ఏడాదిలోనే రూ.1.81 లక్షల కోట్ల అప్పు చేసిన చంద్రబాబు ఆ డబ్బును ఎక్కడ ఖర్చు పెట్టారో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాల అమలులో జగన్‌మోహన్ రెడ్డి తీసు కున్న అభ్యుదయ మార్గాన్ని ప్రజలు గుర్తుంచు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ డి.నజీర్ అహమ్మద్, జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె.శివ,జిల్లా అధికార ప్రతినిధి కదిరికోట సునీల్ కుమార్, జిల్లా అంగన్వాడి విభాగ కార్యదర్శి సావిత్రమ్మ, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు విశ్వనాథ్ రమేష్,పట్టణ బిసి సెల్ అధ్యక్షులు బోయ బజారి,పట్టణ మహిళ అధ్యక్షురాలు లతారెడ్డి,పట్టణ యూత్ అధ్యక్షులు బోయ రాజు,కో ఆప్షన్ మెంబర్ అబ్రార్, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు,పట్టణ ప్రధాన కార్యదర్శులు గడ్డం అంజి,యు.యు నాగేష్,కరే రాము, పట్టణ కార్యదర్శి గుర్వ మాభాష,జెరుబండి రఘువీర, కార్యవర్గ సభ్యులు అల్తాఫ్,2వ వార్డు ఇంచార్జ్ చంద్ర,15వ వార్డు ఇంచార్జ్ సయ్యద్ ఫయాజ్,25వ వార్డు ఇంచార్జ్ జి. శ్రీనివాస్ రెడ్డి,31వ వార్డు ఇంచార్జ్ పాల శ్రీనివాస్ రెడ్డి, 33వ వార్డు ఇంచార్జ్ వడ్డే వీరేష్,నాయకులు మోనే హర్ష,సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు చాంద్ భాష,నియోజకవర్గ అధ్యక్షులు షరీఫ్, జిల్లా కార్యదర్శి కదిరికోట రాజ్ కుమార్, సభ్యులు జశ్వంత్, 17,18 వార్డు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిల్ రసాభాస

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : పట్టణంలో గురువారం ఉదయం మున్సిపల్ చైర్ పర్సన్ మారుఫ్ ఆసియా, కమిషనర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆరు అజెండాలు ప్రవేశపెట్టగా అందులో మూడు అజెండాలు ఆమోదం పొంది మూడు అజెండాలను కౌన్సిల్ సభ్యులు తిరస్కరించడంతో చైర్పర్సన్ ఆ మూడు అజెండాలను వాయిదా వేశారు. మున్సిపల్ అధికారులు కౌన్సిల్ కు కనీస సమాచారం అందించకుండా తీర్మానాలు తయారు చేయడం పట్ల చైర్మన్ డాక్టర్ ఆసియా మారూఫ్ తో సహా మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిల్ సభ్యులు కౌన్సిల్ సమావేశం మధ్యలోనే వెళ్లిపోయారు.

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

విశాలాంధ్ర - రుద్రవరం : ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సర్వసాధారణమని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ అన్నారు. రుద్రవరం ఉన్నత పాఠశాలలో లెక్కలు మాస్టారుగా విధులు నిర్వహిస్తున్న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సోమగౌని వెంకటరమణ గురువారం పదవి విరమణ చెందారు. ఈ సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించి ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ పిఆర్టియు నాయకులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు బంధు మిత్రులు శాలువలతో పూలమాలలతో ఘనంగా సన్మానించి బొకేలను అందించారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోవుల అక్రమ రవాణా..

విశాలాంధ్ర - ఆత్మకూర్ రూరల్ : పట్టణంలోని స్థానిక సంగమేశ్వర సర్కిల్ నందు అక్రమంగా తరలిస్తున్న గోవుల కంటైనర్ను అడ్డుకున్న స్థానికులు హిందువులు దైవంగా పూజించుకునే గోమాతలను అక్రమంగా తరలించడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు పట్టుబడిన గోవులు ఒరిస్సా రాష్ట్రం నుండి నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం కురుకుంద గ్రామానికి తరలిస్తున్నారని సమాచారం తెలుసుకున్న పోలీసులు జలకనూరు సమీపంలో గల బిజినవేముల గోశాలకు గోవులను తరలించి కేసు నమోదు నమోదు చేశామన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని సాయిబాబా నగర్‌లో నాగుల కట్ట గుడి పక్కన ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి ఖండే బ్రదర్స్ గురువారం పూజ చేశారు. ఖండే రంగనాయకులు, కుమారుడు రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి జరిగిన పూజా కార్యక్రమంలో ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వేద పండితుల మంత్రొచ్చరణ మధ్య రాష్ట్ర జర్నలిస్టు యూనియన్ నేత ప్రముఖ పొలిటీషియన్ కండే శ్యామ్ సుందర్ లాల్, మరియు ప్రముఖ యోగ మాస్టర్ ఆనంద్ గురూజి మరియు ఇతర ప్రముఖులు టెంకాయ కొట్టి ఆలయ నిర్మాణానికి చేయూతనిచ్చారు. ఖండె బ్రదర్స్ గతంలో స్థలాన్ని ఉచితంగా కాలనీ ప్రజలకు దానంగాఅందించినట్లు గ్రామస్తులు తెలిపారు. నేడు అదే స్థలంలో నాగుల కట్ట ప్రక్కన ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి సైతం భూమి పూజ చేసి నిరంతరం ఆధ్యాత్మిక భక్తి భావం పెంపొందించడానికి తోడ్పాటు అందించినట్లు శిరివెళ్ల గ్రామ ప్రముఖులు సాయిబాబా నగర్ కాలనీ ప్రజలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆంజనేయ స్వామి గుడి నిర్మాణం చేపడితే గ్రామంతో పాటు సాయిబాబా నగర్‌లో నిరంతరం హనుమాన్ సంకీర్తన కొనసాగుతూ ప్రజల్లో భక్తి భావం ధైర్యం కలిగి ఆధ్యాత్మిక వైభవం కొనసాగుతుందని తెలియజేశారు.

వివాహానికి రావాలంటూ ఎమ్మెల్యేకి ఆహ్వానం

విశాలాంధ్ర - ఓర్వకల్లు : మండల కేంద్రంలో నన్నూరు గ్రామ పురోహితులు కోండ మధుసూదనచార్యులు కుటుంబ సభ్యులతో గురువారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. తన కుమార్తె వివాహ మహోత్సవ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. అనంతరం వారు ఎమ్మెల్యే గౌరు చరితని సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యూనిట్ కన్వీనర్ తలారి విజేయుడు, నాయకులు కానాల రాంభూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.